# REMEMBERING THE 110 YEARS OF RAILWAY TRANSPORT FACILITY IN KAVUTARAM
# 1907 - 2018



## BEGINNING OF MECHANIZATION OF TRANSPORT IN SOUTH INDIA

**From the beginning of the founding of Madras to about 1850's, transport in Madras was quite un-mechanized. Dalhousie played a crucial role in connecting the Presidency cities on military, commercial and political conditions. He wrote extensively on the subject of railways.**

## THE MADRAS RAILWAY COMPANY

**On 8th July 1845, the Madras Railway Company was formed in London. Their objective was the construction of a railway line from Madras to the commercial town called Wallajahriagar and Arcot, a military station. The new Madras Railway Company came into existence.**

**In 1849 the Madras Railway Company was granted on par with the East Indian and Great Indian Peninsula Railway Companies. Madras Railway Company was established by the Deed of Settlement of 26th July 1852 for construction purpose. By the first contract, the construction of railway line commenced from Madras. In June 1853 Sir Henry Pottinger, the Governor of Madras cut the first knot to get moving the construction of Madras Railway and with it the mechanization of transport in south India really began.**

**The most important line from Vijayawada to Guntakal connected the deltas of Krishna and Godavari through Bellary to Bombay Frontier. It proceeded southwards through Dharmavaram.**

## MADRAS AND SOUTHERN MAHRATTA RAILWAY

**This was a combination of two erstwhile companies, the Madras Railway and Southern Mahratta Railway. It served all important places to the north of Madras presidency. The Southern Mahratta had absorbed the whole of Madras Railway in January 1908. The Madras Railway ceased to exist as a separate entity.**

### MUSICAL LINK TO MASULA RAIL LINE

**Visionaries and freedom fighters were engaged in execution of the plans during the India's freedom struggle in the 1900s, tagging no immediate need for improving connectivity between Machilipatnam and other key destinations.**

**But, G. Kotaiah Devara's violin concert on a night in 1903 made it a 'Red Letter Day' in Machilipatnam's history of evolution of transportation facilities. Masula got the railway track facility.**

**Violinist of the Hindustani School, the great Karnatic musician, Garikapati Kotaiah Devara (1861-1924) who was appointed a court musician by the Nizam, belonging to English Colony,**

**had stolen the hearts of British Governor of Madras Oliver Villiers Russel, 2nd Baron Ampthill and his Lady Margaret Russel, Baroness Ampthill with his solo violin concert during the couple's official visit to Machilipatnam in 1903.**

**Mesmerized by the grand welcome and musical treat, Baron Ampthill asked Kotaiah to choose a gift and granted Bezawada-Bandar railway line in response to the appeal from the violinist. Barely four years after the British officials had granted the railway line, Meter gauge train track was laid from Bezwada to Machilipatnam in 1907. First train arrived from Masula to Bezwada on 14-02-1908 and services between Machilipatnam and other major destinations began.**

**There were 13 pairs of trains that used to ply from the beginning on any given day throughout the year, connecting the town to the key locations in South India. A pair of trains, then known as Train Car with two bogies, was run between Vijayawada and Machilipatnam since early 1960s.**

**As many as 12 pairs of trains are being operated from Machilipatnam today, connecting Vijayawada, with Visakhapatnam, Tirupati and Yashwantpur apart from surrounding destinations through daily passenger trains.**





**Arthur Oliver Villiers Russell, 2nd Baron Ampthill GCSI GCIE JP DL (19 February 1869 – 7 July 1935) was a British peer, rower and administrator who served as the Governor of Madras from October 1900 to February 1906 and acted as the Viceroy of India from April to December 1904.**



**Margaret Russell, Baroness Ampthill, (8 October 1874 – 12 December 1957) was wife of Arthur Oliver Villiers Russell. She was a Lady of the Bedchamber to Queen Mary, and in 1918 was made a Dame Grand Cross of the Order of the British Empire and a Dame Grand Cross of the Royal Victorian Order in 1946. She was also a Dame of Grace of the Venerable Order of Saint John of Jerusalem.**







**Madras_Railway_Map_1909,_north_section, From Imperial Gazetteer of India, v. 26, 1909, Railway Map-Section 3, p. 25**




**MADRAS AND SOUTH MAHRATTA RAILWAY**
**Source : Guide to the Madras and Southern Mahratta Railway**

ఆంధ్ర పత్రిక 15 11 1920
రౌద్రి సం॥ కార్తీక శు॥ 3 శనివారము

# మదరాసు అండు సదరన్ మరాటా రైల్వే కంపెనీ లిమిటెడ్

(ఇంగ్లండులో ఇంకార్పొరేటు చేయబడినది)

## నోటీసు.

### ట్రాఫిక్ డిస్ట్రిక్టులు.

ఎమ్. అండు ఎస్. ఎమ్. రైల్వే కంపెనీవారి మీటర్ గాజ్ సెక్షనుమీద యుండు ట్రాఫిక్ డిస్ట్రిక్టులు 1920-వ సంవత్సరము డిసెంబరు నెల మొదటి తేదినుండి ఈ క్రింద తెలుపబడిన ప్రకారము మరల ఏర్పాటు చేయబడును.

| హెడ్ క్వార్టర్సులు. | హద్దులు. |
|---|---|
| 1. వాల్తేరు డిస్ట్రిక్టు (మీటరుగాజ్ సెక్షను) | ... తాడేపల్లినుండి మచిలీపట్టణము వరకు (ఇందులో తాడేపల్లి చేరును) |
| 2. గుంతకల్ డిస్ట్రిక్టు | ... తాడేపల్లి నుండి గడగ్ వరకు, ఈ క్రింద తెలుపబడిన బ్రాంచీలు అందులో చేరును. (తాడేపల్లి, గడగ్ చేరవు)<br>1. ద్రోణాచలమునుండి కర్నూలుకు<br>2. బళ్లారి నుండి రాయదుర్గమునకు<br>3. హొసపేట నుండి కొత్తూరికి<br>4. గుండరోడ్డు జంక్ష |

నుండి కనివిహాళ్లికి

3. గడగ్ డిస్ట్రిక్టు ... రద్దుచేయబడును.

4. ధార్వాడ డిస్ట్రిక్టు ... 1. మార్మగోవానుండి హారిహార్ కు (హారిహార్ చేరదు)
2. అల్నావర్ నుండి డన్డెలికి
3. హుబ్లినుండి గడగ్ కు (గడగ్ చేరును)
4. గడగ్ నుండి హాట్గికి

5. బెల్గామ్ డిస్ట్రిక్టు ... 1. పూనా నుండి లాండాకు (లాండా చేరదు)
2. మీరాజ్ నుండి సన్గ్లీకి
3. మీరాజ్ నుండి కొల్హాపురమునకు

6. బెంగుళూరు డిస్ట్రిక్టు... 1. బెంగుళూరు కంటోన్మెంటు నుండి హరిహార్ కు (బెంగుళూరు కంటోన్మెంటు, హారిహార్ ఇందులో చేరును)
2. ఎశ్వంతపూరునుండి గుంతకల్లుకు (గుంతకల్ చేరదు)

7 పాకాల డిస్ట్రిక్టు ... 1. కాట్పాడి నుండి గూడూరుకు (కాట్పాడి గూడూరు, రేణిగుంట ఇందులో చేరవు)
2. పాకాలనుండి ధర్మవరమునకు (ధర్మవరము చేరదు)

# గుడ్లవల్లేరు

(గుడ్లవల్లేటి వెంకటరత్నంగారు)

మా గ్రామములోనుండియే బందరు, నూజవీడు, లోకల్ ఫండు రోడ్డున్న, గ్రామమునకు సుమారు 2 ఫర్లాంగుల దూరములో బందరు, బెజవాడ రైల్వే రోడ్డున్ను ఉన్నవి. సుమారు 3,000 ల కులోపు జనసంఖ్యకలదు. రు 30,000 లకు లోపుగా శిస్తు చెల్లించే రైతులుగలరు. యీ గ్రామమున్ను సుమారు 20 లోపుగా ధాన్యపు మరలును, ఒక రైసుఫ్యాక్టరీయును, ౮ కలప అడితీలునుగలవు. గ్రామమునకు ఒకమయిలు దూరములోవున్న పుల్లేరుకాల్వకు 2 లాకులున్నూ, ఒక వార్ఫున్ను ఏర్పడియుం డెను. ఈ గ్రామములో పండించు 30000 ల బస్తాలధాన్య ముగాక, గురజ, లింగాలం, ముడికేపల్లి, కమలాపురం, చెన్ను రు, చేవేంద్ర, మొదలగు ౧౦ గ్రామములలోనుంచి, ధాన్య మును కొని తీసుకువచ్చి, యిచటనున్న చేమరలచే బియ్యమును, ఫ్యాక్టరీలను తెల్లబియ్యమును చేయించు కొనుచున్నారు గాని రైలు స్టేషను మా గ్రామమువద్ద లేని హేతువుచేతనున్ను, యిరుప్రక్క లనున్న కవుతవరం, నూజెళ్ల రైల్వేస్టేషనులు రెండును, దూరమగుటచేతను, మా గ్రామమునుండి సదరుస్టేషనులకు సరుకులుచేర్చుటకు ఖర్చులే విశేషమవుటవల్లను, రైలు ద్వారా ఎగుమతిచేయుటకు వీలులేక ప్రతి సంవత్సరము పడవలమీదుగా నీ గ్రామమునుంచి యితరచోట్లకు 2,00,000 ల బియ్యపుబస్తాలను 10,000 ల విలువగల టేకు కల్ప మొద లగు సామానులను, ఎగుమతిచేయుటకు రు 30,000 ల కులోపు విలువగల అపరదినుసులను, యితరచోట్లనుండి యీ గ్రామముకు దిగుమతి అవుటయు జరుగుచున్నది. రైల్వేలైను అతిసామీప్యముగానున్నను మా గ్రామమువద్ద రైల్వేస్టేషను లేకుండుటచేత, నిరుప్రక్కలనున్న రైల్వే స్టేషనులు రెండును 3 మయిళ్ళ దూరములో నుండుట చేతను, మా గ్రామముయొక్క మనుష్యులకును, సరుకులకును, రైల్వేయొక్క సౌఖ్యలాభములు ఏమియు కలుగజాలకుండె ను. మా గ్రామమున వర్తకము చేసే జీవనాధారముగా చేసుకొన్న వారలు చాలమంది గలరు. ఈ గ్రామ ఎగుమతి దిగు

మా చుట్టుపట్లనున్న చిన్నకోట, దగ్గుమిల్లి, కూరాడ, చంద్రాల, వెంకటేంద్ర, చిత్రం, మామిడికోళ్ల, పసుమర్రు, బోయనవారిపాలెం, మొదలగు గ్రామములకు కూడ కవుత వరం, నూజెళ్ల రైల్వే స్టేషనులకంటె మా గ్రామమువద్ద నేము కోరేరైలుస్టేషనే చాలాసమీపమున్నూ లాభమున్నూ సౌఖ్య మున్నూ అయియున్నది. సదరు గ్రామములవారు తమకు కవుతవరం, నూజెళ్ల స్టేషనులవలన, కష్టనష్టములే గాని, సౌఖ్య లాభములు లేనందున మా గ్రామ చెరువువద్దనే రైలుస్టేషను వుండుట చాల ముఖ్యమని యు, మా గ్రామముతోపాటు వారు కూడ రైల్వేవారికి విన్నవించుకొనగా రైల్వేవారు యీ లైనులో యిదివరకే చాలినన్ని దగ్గరగా స్టేషను లున్నవని యు తెలుపుచుండిరి. జిల్లాబోర్డువారును వారి ప్రోవనే త్రొక్కుచుండిరి. రైల్వేవారికి లాభనష్టములతో తప్ప దూరమూ దగ్గరలతో నిమిత్తంలేదని తోచకుండెనా? కాని మా దురదృష్టము. మన యిండియాలోనే బ్రాడ్గేజ్, మీటర్‌గేజ్, రెంటిలోను మైలుమైలునకే స్టేషను లుండుట, సంచారము చేసిన వారికిని రైల్వే గైడ్ చూచినవారికిని విస్పష్టము. లైను వేసినప్పుడు వేసిన స్టేష నులు తప్ప తిరుగ స్టేషనులు వేయకూడదని రైల్వేవారి అభి ప్రాయమా? అట్లయినచో మనచుట్టునున్న రైల్వే లైను లలో ఎన్ని క్రొత్తవి నిర్మించి, పాతవానిని తీసివేసిరో రైల్వే ప్రయాణీకుల కెరుక. ప్రతిసంగతియు కాలక్రమముగాన మార్పు లు పొందినసే గాని, సౌఖ్యమేర్పడదు. మా గ్రామములో అతి గులు నివశించుటకు చక్కని వసతము లున్నవి. యీ గ్రామ మున రైల్వేస్టేషను లేనిలోపమును, గవర్నమెంటువారును, రైల్వేవారును కనిపెట్టియుండుట కడువిచారనీయము. కాబట్టి యీసంగతి సందర్భములన్నియు జిల్లాబోర్డువారును, అధికారా నధికారులకు గౌరవనీయులును మా జిల్లాసంఘమువారును, ఆంగ్ల, ఆంధ్ర పత్రికాధిపతులును, దేశసేవా ధురంధరులును, పరోపకార శీలురును, సావకాశముగా విమర్శించి గవర్న మెంటువారికిని రైల్వేవారికిని, సమయానుకూలముగా నచ్చ జెప్పి మా గ్రామ చెరువువద్ద ఏ విధముగు రైల్వేస్టేషనైనను ఒకటివేయుంచ ప్రయత్నించెదరని మనఃపూర్వక వందన సహి [illegible]

మతులు పడవలమీద గాకుండా మా గ్రామమువద్ద రైల్వేస్టేషను యేర్పడి సరకులు రైల్వేద్వారా నేరుగా గమ్యస్థానములు చేరగలిగినచో వర్తకము చేయువారికి కష్టములు ఖర్చులు తగ్గి ఎక్కువలాభము వచ్చుటయు రైల్వేవారికికూడ ఎక్కువ ఆదాయము వచ్చుటయు సంభవించును. పడవలవల్ల ఎగుమతి దిగుమతులు చేయుటలో అతికష్టములున్ను నష్టములున్ను కలుగుచున్నట్టి వర్తకులకు కొంతవరకు నిరుత్సాహము కలుగుటయు తటస్థించును. ఇట్టిస్థితిలో మా గ్రామమువద్ద రైల్వేస్టేషను ఉండుట అతిముఖ్యము. వర్తక, వ్యవహారముల కొరకు యీగ్రామస్థులు ఇతరపట్టణములకు ప్రతిదినము చాలమంది ప్రయాణము చేయుచుందురు. చేమరలలో నేమి యితరవిధముగా నేమి, యీగ్రామములో దినమునకు ౧౦౦౦ మంది కూలీలు పనిచేయుచుందురు. వారందరు యితరజిల్లాలనుంచి రావలసినవారై యున్నారు. అట్టివారల రాకపోకలకు కూడా యీగ్రామమువద్ద రైల్వేస్టేషను ఉండుట అత్యవసరము. మేము రైల్వేస్టేషనుకోరే ప్రదేశము రైల్వేలైనును అంటిన చెర్వుకట్ట అయియున్నది. ఆచెరువులో యూరపియనులు భుజించుటకు ప్రియతమమగు నానాజాతి చేపలున్నవి. ఆపక్షులను పట్టుకొనుటకై అనేకమంది యూరపియనులు, నిచ్చటికి విచ్చేయుటకై కవుతవరం రైలుస్టేషనులోదిగి పదిక్రోసులు యీచెరువువద్దకు దయచేయుచుందురు. ఇట్టివారికి నిచ్చట రైలుస్టేషనున్నచో మహోపయోగము. బందరు, బెజవాడ లైనులో ప్రయాణము చేయు ప్రతిమానవునికిని, మాగ్రామము సమీపించుటతో నిచట చెర్వువద్ద రైల్వేస్టేషనులేకపోవుట పొరబాటనితోచకమానదు. ఇంటివానుకొని పోవురైలుబండి నెక్కుటకు 8 మైళ్లు జనరల్ రోడ్డుమీదుగా ఎగువకుపోయి ఎక్కి అక్కడనుండి 2 మైళ్లు రైలుబండిమీదుగా దిగువకుతిరిగివచ్చి యింటివానుకొని పోవు రైలు బండిలో కూర్చున్న ఏప్రయాణీకుని మనస్సు తహతహలాడకుండును. నర్సాపురం ఆకివీడు, భీమవరం, బంటుమిల్లి మొదలగు గ్రామములనుండి బందరు, బెజవాడ ప్రయాణము చేయువారలు పడవలలోవచ్చి మా గ్రామవార్ఫువద్ద దిగి అక్కడికి 8 మైళ్లదూరములో నున్న కవుతవరం రైలుస్టేషనుకు సకల కష్టములుపడి చేరుదురు. వార్ఫువద్దనుంచి వకమైలు దూరములో వున్న మాగ్రామమువద్ద రైలుస్టేషను వున్నయెడల ఆప్రయాణీకులకు చాల లాభమును, సౌఖ్యమును అయియున్నది.

[illegible]
సామాన్యము కనుమరుగైనవిగాని, వనగ్రామము, తాలూకా, మండలములకనిగాని, వుపయోగపడుటకు వీలులేదు. ఎప్పుడెప్పుడెవరెవరికి నుపయోగపడునో ఎవ్వరికి తెలియును. ఈగ్రామము విశేషముగా అధికారుల రాకపోకలు గలదైనందున వారికి కూడ యిక్కడ స్టేషను అవశ్యకము.

## వృత్తాంతములు

వర్షపాతము.___ గడచిన జనవరి 1 వ తేది మొదలు 19.17 అంగుళముల వాన కురిసినది. ఈ కాలమున సగటున 9 61 అంగుళములు కురిసియుండవలెను.

---

సేవకుండు యజమానురాలిచే కలియంబడుట:- గడచిన సోమవారము తెల్లవారి అలెగ్జాండ్రా ప్లేసునందలి పీక్ ప్యూమందిరమున ఎఫ్. ఎమ్. మ్యాక్ వుడ్ గారి కొమార్తెను దంపుట కైతడు పూర్వమాలువారముల క్రిందట పనిలోనుండి తొలగింపబడిన యాఅరనౌకరు గొంకును ప్రయత్నించెనట. ఆ యాఅరనౌకరు అరెస్టు చేయబడెను. మిస్ మ్యాక్ వుడ్ గారి కత్యల్పమైన గాయములు మాత్రమే తగిలినవి.

---

ఢిల్లీ సామ్రాజ్యరాష్ట్రము:— దీని వైశాల్యము 623 చదరపుమైళ్లు. జనసంఖ్య 396,987. దీని పరిపాలనకుంగాను 1913-14 వ సంవత్సరమున రు 31,64,125 లు వ్యయమైనవి. నూతన ఢిల్లీ నిర్మాణ వ్యయమునందు, అనేక విధములైన యభివృద్ధి కార్యములకుంగాను వెచ్చింపబడిన 19లక్షలరూప్యములును నైనివేర్పాటుచేయబడిన మొత్తములో చేరినవి. ఆరాష్ట్రమువలన గొంచెమెక్కువగ 12¼ లక్షల రూప్యములుమాత్రమే వచ్చినవి. అని ఇండియాపత్రిక వ్రాయుచున్నది.

---

ప్రాణాపాయకరమైన ప్రమాదము:— కలకత్తా యందలి పిండిమిసిరెడి యొకకర్మాగారములో హరిదాసు బైరాగి యను వంగదేశస్తుండు పనిచేయుచుండంగా అతండా యంత్రమునకు సంబంధించిన తోలుబద్దెలో చిక్కుకొనెను. ప్రాణాపాయకరమైన గాయములు తగులుటచే అతండాసుపత్రికి తీసికొనిపోబడెను గాని బ్రతుకలేదు. ఆకర్మాగారము పేరు సిటీఫ్లాక్ మిల్సు— అని స్టేట్సుమనుపత్రిక వ్రాయుచున్నది.

ఆంధ్రపత్రిక

1౯౨1-వ సం॥ ఆగస్టు నెల ౩1 వ తేది బుధవారము

# మద్రాసు అండు సదరన్ మరాటా రైల్వేకంపెనీ లిమిటెడ్

ఇంగ్లాండులో ఇంకార్పొరేటు చేయబడినది.

## నోటీసు

## 1921 సం॥రం ఆగష్టు నెల 15 తేది నుండి సెప్టెంబరు 7వ తేదివరకు బెజవాడలో జరుగబోవు పుష్కర మహోత్సవము.

పై మహోత్సవమునకు పోనుద్దేశించినట్టి యాత్రికుల సౌకర్యార్థమై రైల్వేకంపెనీవారు బెజవాడ, రాజమండ్రీ, బిట్రగుంట, నర్సారావుపేట, మచిలీపట్టము ఈ స్టేషనులకు మధ్యను, మఱియు నర్సారావుపేట మచిలీపట్టము స్టేషనులకు మధ్యను కావలసినంత ప్రయాణికులు ఉన్న పక్షమునందు ఎన్నితడవలైనను స్పెషలుబండ్లు పోవుటకు తగిన ఏర్పాటులను చేసెదరు. ఈబండ్లు మూడవ తరగతి ప్రయాణికులను మాత్రమే తీసికొని పోవును. అయితే చాలినంత రెండవతరగతి ప్రయాణికు లున్నప్పుడు రెండవతరగతి పెట్టికూడ చేర్చబడును. 3082

ఆంధ్రపత్రిక 1 6 1925

క్రోధన సం॥ జ్యేష్ఠమాస శు॥ సోమవారము

# మద్రాసు అండు సదరన్ మరాటా రైల్వేకంపెనీ లిమిటెడ్

(ఇంగ్లాండులో ఇంకార్పొరేటు చేయబడినది)

## నోటీసు

బెజవాడ మచిలీపట్టణము బ్రాంచిలైనుమీద రాత్రి బండ్ల రాకపోకలు యిదివరలో తెలియజేసిన ప్రకారము 15-6-25 తేదినుండిగాక 7-6-25 తేదినుండియే ప్రారంభమగునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

# మద్రాసు అండు సదరన్ మరాటా రైల్వేకంపెని లిమిటెడ్

(ఇంగ్లాండులో యిన్ కార్పొరేటు చేయబడినది)

## నోటీసు

1926 సంవత్సరము నవంబరు 15 తారీఖు మొదలు బెజవాడనుండి మచిలీపట్టణమునకు పోవు నెంబరు 14, 52 బండ్లును, మచిలీపట్టణమునుండి బెజవాడకు వచ్చు నెంబరు 47, 13 బండ్లును, బెజవాడకును మచిలీపట్టణమునకు మధ్యనుండు స్టేషనులన్నిటిలోను ఆగుచు యీ దిగువ ఉదహరించిన కాలము ప్రకారము నడుచును.

## బెజవాడనుండి మచిలీపట్టణమునకు వచ్చు బండ్లు

| స్టేషన్లు | నెంబరు 14 పాసింజరు | | | నెంబరు 52 పాసింజరు | | |
|---|---|---|---|---|---|---|
| బెజవాడనుండి బయలుదేరుట | ఉదయం | గం॥ | 6-35 | సాయంత్రం | గం॥ | 6-55 |
| గుడివాడ వచ్చుట | ,, | ,, | 7-51 | ,, | గం॥ | 8-17 |
| గుడివాడ బయలుదేరుట | ,, | ,, | 7-58 | ,, | ,, | 8-24 |
| మచిలీపట్టణము వచ్చుట | ,, | ,, | 9-20 | ,, | ,, | 9-45 |

## మచిలీపట్టణమునుండి బెజవాడకు పోవు బండ్లు

| స్టేషన్లు | నెంబరు 47 పాసింజరు | | | నెంబరు 13 పాసింజరు | | |
|---|---|---|---|---|---|---|
| మచిలీపట్టణము నుండి బయలుదేరుట | ఉదయం | గం॥ | 7 | సాయంత్రం | గం॥ | 6-30 |
| గుడివాడ వచ్చుట | ,, | ,, | 8-20 | ,, | గం॥ | 74-6 |
| గుడివాడ బయలుదేరుట | ,, | ,, | 8-27 | ,, | ,, | 7-53 |
| బెజవాడ వచ్చుట | ,, | ,, | 9-50 | ,, | ,, | 9-15 |

# మద్రాసు అండు సదరన్ మహారాటా రైల్వే కంపెనీ లిమిటెడ్.

(ఇంగ్లాండులో ఇన్ కార్పొరేటు చేయబడినది)

# నోటీసు.

## 1928--1929

## క్రిస్మస్ & నూతన సంవత్సర సెలవురోజులందు

## 3 వ తరగతి చౌకయైన రిటర్న్ టిక్కెట్లు

## 3 వ తరగతి రిటర్న్ టిక్కెట్టు ధరలు

| | | | రూ. | అ. | | రూ | అ |
|---|---|---|---|---|---|---|---|
| రాణిపేట | స్టేషను నుండి | మద్రాసుకు | 1 | 14 | మద్రాసు నుండి బెంగుళూరు సిటికి లేక కన్టోన్మెంటుకు | 5 | 12 |
| కాట్పాడి | ,, | ,, | 2 | 4 | | | |
| గుడియాత్తం | ,, | ,, | 2 | 10 | | | |
| ఆంబూరు | ,, | ,, | 3 | 2 | ,, ,, బెజవాడకు | 6 | 0 |
| వాణియంబాడి | ,, | ,, | 3 | 6 | | | |
| జోలార్పేట | ,, | ,, | 3 | 10 | ,, ,, తిరుపతి (తూర్పు) స్టేషనుకు (రేణిగుంట మూలముగా) | 2 | 6 |
| బౌరింగ్ పేట | ,, | ,, | 4 | 10 | | | |
| బెంగుళూరు సిటి లేక కంటోన్మెంటు | ,, | ,, | 5 | 12 | | | |
| తిరుత్తణి | ,, | ,, | 1 | 6 | బెంగుళూరు సిటి నుండి (గుంతకల్ మార్గముగా) రైచూరికి | 5 | 12 |
| నగరి | ,, | ,, | 1 | 10 | | | |
| పుత్తూరు | ,, | ,, | 1 | 14 | | | |
| రేణిగుంట | ,, | ,, | 2 | 2 | తుంకూరు నుండి (బెంగుళూరు సిటి గుంతకల్ మార్గముగా) రైచూరికి | 6 | 6 |
| రాజంపేట | ,, | ,, | 3 | 4 | | | |
| నందలూరు | ,, | ,, | 3 | 6 | | | |
| కడప | ,, | ,, | 4 | 0 | | | |
| ఎఱ్ఱగుంట్ల | ,, | ,, | 4 | 6 | దేవనగిరినుండి బెంగుళూరు సిటికి | 4 | 12 |
| ముద్దనూరు | ,, | ,, | 4 | 10 | పూనా ,, శంగ్లికి | 4 | 0 |
| తాడిపత్రి | ,, | ,, | 5 | 4 | డిటో ,, కొలాపూరు సిటికి | 4 | 8 |
| గుత్తి | ,, | ,, | 5 | 14 | డిటో ,, బెల్గామునకు | 5 | 10 |
| గుంతకల్ | ,, | ,, | 6 | 4 | శంగ్లి ,, పూనాకు | 4 | 0 |
| ఆదోని | ,, | ,, | 6 | 12 | కొల్హాపూరు ,, డిటో | 4 | 8 |
| రైచూరు | ,, | ,, | 7 | 6 | | | |
| | | | | | బెల్గాం ,, డిటో | 5 | 10 |
| నెల్లూరు | ,, | ,, | 2 | 14 | | | |
| పడుగుపాడు | ,, | ,, | 2 | 14 | డిటో ,, హుబ్లికి | 2 | 4 |
| సింగరాయకొండ | ,, | ,, | 4 | 0 | | | |
| ఒంగోలు | ,, | ,, | 4 | 6 | డిటో ,, గడగ్కు | 3 | 2 |
| వేటపాళెం | ,, | ,, | 4 | 14 | | | |
| చీరాల | ,, | ,, | 5 | 0 | హుబ్లి ,, బెల్గామునకు | 2 | 4 |
| బాపట్ల | ,, | ,, | 5 | 2 | | | |
| నిడుబ్రోలు | ,, | ,, | 5 | 6 | బెంగులూరు సిటి లేక కన్టోన్మెంటు ,, తిరుపతి (తూర్పు) స్టేషనుకు (కాట్పాడి మూలముగా) | 5 | 0 |
| పొన్నూరు | ,, | ,, | 5 | 8 | | | |
| తెనాలి | ,, | ,, | 5 | 10 | | | |
| గుంటూరు | ,, | ,, | 5 | 14 | | | |
| బెజవాడ | ,, | ,, | 6 | 0 | | | |
| [illegible]పేట | ,, | ,, | 6 | 12 | బెజవాడనుండి (గూడూరు మార్గముగా) డిటో | [illegible] | [illegible] |
| ఏలూరు | ,, | ,, | 6 | 12 | | | |
| తాడేపల్లిగూడెం | ,, | ,, | 7 | 4 | | | |
| నిడదవోలు | ,, | ,, | 7 | 6 | | | |
| గోదావరి | ,, | ,, | 7 | 10 | | | |
| రాజమండ్రి | ,, | ,, | 7 | 10 | వాల్తేరు నుండి (గూడూరు మార్గముగా) డిటో | 9 | 2 |
| సామర్లకోట | ,, | ,, | 8 | 2 | | | |
| కాకినాడపోర్టు లేక టౌను | ,, | ,, | 8 | 4 | | | |
| పిఠాపురం | ,, | ,, | 8 | 2 | | | |
| వాల్తేర్ | ,, | ,, | 9 | 10 | | | |

| | | | |
|---|---|---|---|
| దేవనగిరి (బెంగుళూరు సిటి మూలముగా) నుండి | మద్రాసుకు | 8 | 10 |
| తుంకూరు (బెంగుళూరు సిటి మూలముగా) ,, | ,, | 6 | 0 |
| హాస్పేట్ (గుంతకల్లు మూలముగా) ,, | ,, | 7 | 6 |
| బళ్ళారి (గుంతకల్లు మూలముగా) ,, | ,, | 6 | 12 |
| మదనపల్లిరోడ్డు (రేణిగుంట మార్గముగుండా) ,, | ,, | 4 | 0 |
| తిరుపతి (రేణిగుంట మూలముగా) ,, | ,, | 2 | 6 |
| పాకాల (రేణిగుంట మూలముగా) ,, | ,, | 2 | 14 |
| చిత్తూరు (కాట్పాడి మూలముగా) ,, | ,, | 2 | 10 |
| నంద్యాల (గుంతకల్ మూలముగా) ,, | ,, | 7 | 12 |
| నర్సారావుపేట (బెజవాడ మూలముగా) ,, | ,, | 6 | 8 |
| గుడివాడ (బెజవాడ మూలముగా) ,, | ,, | 6 | 10 |
| మచిలీపట్ణం (బెజవాడ మూలముగా) ,, | ,, | 7 | 0 |

| | | | |
|---|---|---|---|
| గడగ్ నుండి (గుంతకల్ & రేణిగుంట మార్గముగా) | తిరుపతి తూర్పు స్టేషనుకు (కాట్పాడి మూలముగా) డిటో | 7 | 0 |
| హుబ్లి నుండి (గుంతకల్ రేణిగుంట మార్గముగా) | డిటో | 7 | 10 |
| దేవనగిరి నుండి (బెంగుళూరు సిటి & కాట్పాడి మార్గముగా) | డిటో | 8 | 6 |
| హరిహర నుండి (బెంగుళూరు సిటి & కాట్పాడి మార్గముగా) | డిటో | 8 | 7 |

3-వ తరగతి రిటర్న్ టిక్కెట్లు ధరలు హౌరా, హైదరాబాదు, సికంద్రాబాదు మొదలగు స్థలములనుండి మద్రాసుకు, మద్రాసునుండి సదరు స్థలములకు, బొంబాయినుండి మద్రాసు.

| | | రిటన్ టిక్కట్ల ధరలు మెయిలు రూ. అ. పై | ఆర్డినరి రూ. అ. పై | | | రిటన్ టిక్కట్ల ధరలు మెయిల్ రూ. అ. పై | ఆర్డినరి రూ. అ. పై |
|---|---|---|---|---|---|---|---|
| హౌరానుండి (వాల్తేరుమార్గముగా) | మద్రాసుకు | 32 9 0 | 24 15 0 | మద్రాసు నుండి (వాల్తేరుమార్గముగా) | హౌరాకు | 32 9 0 | 24 15 0 |
| బొంబాయినుండి (రైచూరుమార్గముగా) | డిటో | 20 4 0 | 18 0 0 | | | | |
| | | మె & ఆ - రూ. అ. పై. | ఆ & మె రూ. అ. పై. | | | మె & ఆ - రూ. అ. పై. | ఆ & మె రూ. అ. పై. |
| హైదరాబాదు నుండి (బెజవాడ మార్గముగా) | ,, | 12 2 0 | 12 4 0 | మద్రాసు నుండి (బెజవాడ మార్గముగా) | హైదరాబాదు | 12 4 0 | 12 2 0 |
| సికంద్రాబాదు నుండి (బెజవాడ మార్గముగా) | | 12 0 0 | 12 3 0 | మద్రాసు నుండి (బెజవాడ మార్గముగా) | సికంద్రాబాదు | 12 3 0 | 12 0 0 |

ఈ 3వతరగతి చీప్ రిటర్న్ టిక్కెట్లు 14-12-28 తేదీనుండి 31-12-28 వరకు యివ్వబడును ఇందులో మొదటి కడపటి తేదీలు చేరును. 14-1-1929 తేది రాత్రి 12 గంటలవరకు యీ టిక్కెట్లు చెల్లుబడి యగును. ఈ రైల్వేమీద ఆ యా స్టేషనులందివ్వబడు టిక్కెట్లు నార్తు వెస్టు లైనుమీద వాల్టేరు మద్రాసు స్టేషనులకు మధ్య రెండువైపులందును, నార్తు-ఈస్టులైను మీద వాల్టేరు-మద్రాసు స్టేషనులకు మధ్య రెండు వైపులందును మెయిలుబండ్లలో చెల్లుబడికావు. మెయిల్ బండ్లయందు వచ్చునట్టియు, మరియు ఇతర రైలుస్టేషనులకు పోవునట్టి ప్రయాణీకులచే పూర్తిగా నిండియుండును.

3 సం॥ రములకు పైన 12 సం॥ రములకులోగా వయస్సుగల పిల్లలకు సగము రిటర్న్ ఛేరుకు టిక్కెట్లు యివ్వబడును.

యాత్రపన్ను వసూలు చేయుబడునట్టి స్థలములందు, సదరు మొత్తముకూడ ఈ ధరలతో చేర్చబడును.

3 వ తరగతి చీప్ రిటర్న్ టిక్కెట్లుగల వారు వ్యత్యాసముగల పైకమును చెల్లించినను పెద్ద తరగతులలో ప్రయాణముచేయ వీలులేదు లేక ప్రయాణమును మధ్యలో నిలిపి, మరలపోవ వీలు లేదు లేక ఈ ప్రకటనయందు తెలుపబడిన మార్గముల మూలముగానే తప్ప ఇతరమార్గముల గుండా పోకూడదు.

ఈ టిక్కెట్లకు తిరిగి పైక మివ్వబడదు.

మొదటి, రెండవ తరగతి టిక్కెట్లకు ప్రత్యేక ప్రకటనలను పెద్దప్రకటనలను, పెద్దప్రకటన కాగితములను చూడుడు.

5340

ఆంధ్రపత్రిక

1932-వ సంవత్సరము ఆగస్టు నెల

27-వ తేది శనివారము.

# మద్రాసు, దక్షిణ మహారాష్ట్ర రైల్వే కంపెనీ లిమిటెడ్

(ఇన్ కార్పొరేటెడ్ ఇన్ ఇంగ్లండ్)

## ప్రకటన

### రైళ్ల రాకపోకల మార్పులు

యం. యస్. యం. రైల్వే అండ్ రైళ్ల రాకపోకలు మార్చబడినవి. ఈమార్పులు 1932 సం॥ సెప్టెంబరు 1-వ తేదీ నుండి అమలులోనికి వచ్చును.

ఈ రైల్వే బ్రాడ్ గేజి సెక్షనుమీదను, బెంగుళూరు సిటీనుండి గుంతకల్లు, గడగ్ నుండి మచిలీపట్నము, ధర్మవరమునుండి పాకాల, కాట్పాడి నుండి గూడూరులకు పోవు మీటర్ గేజి సెక్షనుల మీదను కలిగిన ముఖ్యమార్పులు అందరకును తెలియుటకై ఈ క్రింద ప్రచురింపబడినవి.

పూర్తి వివరములకు ఆంగ్ల పాకెట్ టైంటేబిలులను చూడవలయును. ఇవి 1932 సం॥ ఆగస్టు 29 వ తేది నుండి అన్ని స్టేషనులందును ఒక్కొకటి ఒకఅణాకు అమ్మబడును.

20 నెం. 151, 152, ప్యాసింజరు బండ్లు ప్రస్తుతము బెజవాడ భీమవరం మధ్యనడుచునవి యిక ముందు బెజవాడ మచిలీపట్నం మధ్య నెం. 51, 52 బండ్లగ నడుచును. నెం. 52 బండి బెజవాడలో ప గం 11-35 లకు బయలుదేరి మచిలీపట్నంకు ప గం 2-25 లకు చేరును.

21 నెం. 55 క్రొత్త ప్యాసింజరు బండి యొకటి మచిలీపట్నం నుండి సా గం 3 0 లకు బయలుదేరి బెజవాడకు సా గం 5 55 లకు చేరును.

22 నెం. 56 నూతన ప్యాసింజరు యొకటి బెజవాడలో ప గం 2-50 లకు బయలుదేరి మచిలీపట్నంకు సా గం 5-45 లకు చేరును.

ఆంధ్రపత్రిక
1938 వ సంవత్సరము జూలై నె.
25 వ తేది సోమవారము

# బెజవాడ - బందరు రైలుమార్గము

## ఎం. ఎస్. ఎం. రైల్వేవారు కొనుట

### ఏలూరు, నరసాపురం, బెజవాడ, కృష్ణాజిల్లాబోర్డులకు నష్టపరిహారము

(స్వకీయాని లేఖరి)

ఏలూరు, జూలై 24:—

ఇదివరలో ప. గోదావరి జిల్లాబోర్డు, కృష్ణా జిల్లాబోర్డుల విస్తీర్ణమంతయూ ఒకే కృష్ణాజిల్లా బోర్డుగా కలసి యుండినకాలములో ఆ జిల్లాబోర్డు సొమ్ముచే బెజవాడ బందరు రైలుమార్గము నిర్మింపబడెను. తరువాత ఆ జిల్లాబోర్డు ప. గోదావరి, కృష్ణాజిల్లాబోర్డులుగ విభజింపబడిన తరువాత, దానిపైవచ్చు నికరాదాయము రెండు బోర్డులవారు పంచుకొనుచుండిరి. అటుపిమ్మట ప. గోదావరి బోర్డు ఏలూరు, నరసాపురం బోర్డులుగనూ, కృష్ణా జిల్లాబోర్డు, కృష్ణా, బెజవాడ బోర్డులుగనూ విభజింపబడినందున ఆ ఆదాయము ఈ నాలుగు బోర్డులవారు పంచుకొను చుండిరి. కాని, ఈ రైల్వేను ఇటీవల మద్రాసు అండు సదరన్ మహారాటా రైల్వేవారు కొని, అందు నిమిత్తము మొత్తం రు 30,46,746-9-8 పైసలు మద్రాసు గవర్నమెంటువారి కిచ్చిరి. ఈ మొత్తమును మద్రాసు గవర్నమెంటువారు ఏలూరు బోర్డునకు నూటికి 23.6 వంతుననూ, నరసాపురం బోర్డునకు 22.4 వంతుననూ, కృష్ణా బోర్డునకు 28.7 వంతుననూ, బెజవాడ బోర్డునకు 25.3 వంతుననూ పంచదలచితిమని, ఏలూరు బోర్డువారికి తెలియపర్చియున్నారు. రాబోవు 1-వ తేదీకి ఏలూరు, నరసాపురం బోర్డులు రెండునూ కలిపి వేయుదురని తెలియుటచే, ప. గోదావరి జిల్లా బోర్డునకు మొత్తము 46 వంతులు మొత్తము వచ్చును. అనగా. ప.గోదావరి జిల్లాబోర్డువారికి రు 1401494 వచ్చును. ఈ మొత్తం ఖర్చువిషయములోనే బోర్డువారు సమగ్రముగు ప్రణాళికను తయారుచేసి పంపిన ప్రభుత్వము వారాలోచించెదరని, మొన్న శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారు నుడివియుండిరి.




## రైల్వే స్టేషన్

1907 సం.లో పూర్తిఅయిన బెజవాడ–బందరు యినుపదారితోబాటు 'కవుతరం' రైల్వే స్టేషన్ ఏర్పాటుఅయింది. ఇది గ్రామానికి సుమారు 2మైళ్ళు దూరమందున్నది. నాడు గుడ్లవల్లేరు రైల్వేస్టేషన్ లేదు అందుచేత గుడ్లవల్లేరు, చిత్రం, మామిడికోళ్ళ, కూరాడ, దగ్గుమిల్లి, విన్నకోట, పెసరమిల్లి,వెణుతురుమిల్లి, డోకిపర్రు గ్రామస్థులకు సమీపంగా వుండునట్టును, రహదారీ పడవలమీద బందరు కైకలూరు తాలూకా గ్రామాదుల నుండి వచ్చే ప్రయాణీకుల సౌకర్యార్థం, ముఖ్యంగా ఆంధ్రలక్ష్మీ ఇండస్ట్రియల్ కంపెనీ ఉత్పత్తి చేసిన ఉప్పుడు, పచ్చిబియ్యం ఎగుమతి చేయడానికి అందుబాటులో వుండుటకు మధ్యస్థంగా ఏర్పాటుచేశారు.

కానీ ఈ స్టేషన్ ఈ గ్రామమునకు చాల దూరమందుండుటవల్ల చీకటి కాలమందు, వర్షాకాలమందు ఈ గ్రామస్థులు నానాబాధలు పడవలసి వచ్చేది. అందుచేత వీరపనేని గోపాలకృష్ణయ్య చౌదరిగారి పూనికతో 1939లో కృష్ణాజిల్లా ప్రయాణీకుల సంఘమొకటి ఏర్పడింది. దీనికి వీరే సెక్రటరీగా వుండి కార్యాలయమును యిక్కడే పెట్టి నడిపిరి. దీని ఆధ్వర్యమున ఈ గ్రామమునకు సమీపముగా వుండునట్టు 'కవుతరం గేటు' అను రైల్వేస్టేషన్ ది.4–9–1939 తేదీన యేర్పడింది. రెండవ ప్రపంచ యుద్ధకాలమందు యీ స్టేషన్ మూయబడి, యుద్ధానంతరం తిరిగి తెరువబడింది. ఈ కవుతరం గేటుస్టేషన్ యీ గ్రామస్థులకు అందుబాటులో వుండుట యే గాక వెణుతురుమిల్లి. దగ్గుమిల్లి, కొంగంచెర్ల తదితర గ్రామస్థులకు గూడా అందుబాటులో వుండి బహుళ ప్రజోపయోగంగా వుంది. ప్రయాణీకుల సౌకర్యార్థమై శ్రీ కానూరి బ్రహ్మయ్యగారి కుమారుడు రామమూర్తిగారు 1948 సం.లో అయిదువేల రూపాయిలు వ్యయపరచి విశ్రాంతి భవనమును కట్టించిరి. ఈ స్టేషన్ ఏర్పాటులో ప్రముఖపాత్ర వహించి అవిరళకృషి చేసిన వీరపనేని గోపాలకృష్ణయ్యచౌదరిగారు ప్రశంసాపాత్రులు. ఈ స్టేషన్‌లో మొదట పనిచేసిన మాస్టర్ బాడిగ వెంకట దాసయ్యగారు 1964లో 14/6 కి.మీ. వద్ద రైల్వేస్టేషన్ నూత్న భవనాలు, క్వార్టర్సు ఏర్పడ్డాయి.

రైలు వంతెన నిర్మాణం ముగిసినపదిహేనేళ్ళకు బందరు బెజవాడ మీటర్‌గేజిరైలు మార్గం వచ్చింది. 1908 ఫిబ్రవరి 14వ తేదీన మొదటిసారిగా బందరు నుంచి బెజవాడకు రైలు వచ్చింది. తరువాత మచిలీపట్టణం మార్మగోవా రైలు వచ్చింది. గోవాలో ఈ రైలు బడ్‌బందర్ స్టేషన్ వద్ద ఆగిపోయేది. రెండు రేవుల అనుసంధాన విధానం క్రింద ఈ రైలు వేశారు. 1952 లో ఈ రైలు రద్దు చేశారు. బందరు బెజవాడ రైలు వేసేటప్పుడు ముందుగా కౌతరం స్టేషన్ దగ్గర కౌతరం గేటు అనే స్టేషన్ నెలకొల్పారు. దీని నిర్మాణానికి కట్టమంచి కొళందరెడ్డిగారు స్వయంగా విరాళం ఇచ్చారు. అందుకు కారణం అప్పుడు కౌతరం నుంచి ధాన్యం, బియ్యం, అపరాలు భారీగా రవాణా అయ్యేది. గుడివాడ ప్రాంతంలో రైసు మిల్లులు అధికంగా ఉండేవి. ముఖ్యంగా రెడ్డిగారు కౌతరంలో, నెలకొల్పిన 'ఆంధ్రలక్ష్మీ ఇండస్ట్రీస్ లిమిటెడ్' సంస్థ భారీగా బియ్యం రవాణా చేసేది. ఆ మిల్లు అవసరం కోసం కౌతరం వద్ద స్టేషన్ కావాలి. దానిని దృష్టిలో పెట్టుకొనే అక్కడ స్టేషన్ ఏర్పాటుకు ఆయన చొరవతీసుకొని పలుకుబడి ఉపయోగించి కొంత విరాళం కూడా ఇచ్చి కృతకృత్యులయ్యారు.

బెజవాడలో పూర్ణానందంపేట రైలుగేటు ఏర్పాటు కోరుతూ అప్పటి రైల్వేలకు 1500 రూపాయలు విరాళం ఇచ్చారు. ఇందుకు కారణం నేటి మామిడి కాయల పాకలు ఉన్నచోట ఆయన పరిశ్రమలు నెలకొన్నాయి.

1923లో గుడివాడ- భీమవరం రైలుమార్గం ఏర్పడింది. అందుకు అవసరమైన స్థల సేకరణకోసం, పరిహారం మొత్తాన్ని నిర్ధారించి నిర్వాసితులకు అందజేసేందుకు గాను కృత్తివెంటి నాగేశ్వరరావుగారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు.

వాస్తవానికి కృష్ణామండలం సర్వతోముఖ ప్రగతి కృష్ణానదిపై రైలు వంతెన నిర్మాణంతో ప్రారంభమైంది. నేటి స్వతంత్ర భారతావనిలో 56 సంవత్సరాల తరువాత కూడా ఎంత చెప్పుకోతగిన అభివృద్ధి జరిగినా పథకాలు అమలు జరపడంలో చిత్తశుద్ధి, నిజాయితీ కొరతగా కనిపిస్తున్నది. ఆనాటి నిర్మాణాలు ఎంతో పటిష్టంగా ఉండేవి. ఆనాటి నీతినిజాయితీలకు దర్పణంగా విజయవాడలో కృష్ణానదీ గర్భంలో మిగిలిన పాతవంతెన శిధిలాలనే చెప్పుకోవాలి. ✪



**Cattamanchi Kolanda Reddy contributed greatly to the enrichment of the life of Kavutaram in the early 20thcentury.**

**BOY BORN IN TRAIN AT KAVUTARAM**

**Sri. Ravvavarapu Syamasundara Rao, a native of Oleru was born while her mother was traveling in a train from Oleru to her maternal place, Kavutaram. Before reaching the destination of Kavutaram old railway station, she got pains. The train was stopped in the outskirts of Kavutaram village and the medical staff of railways completes the maternity delivery process. The train continued its journey after a delay because of the delivery. This news was published in daily newspaper and only after seeing this news; his paternal family members at Oleru village came to know about his birth and rushed to Kavutaram village. (As informed by Sri. Ravvavarapu Syamasundara Rao,R/O: Oleru, Bhattiprolu Mandal, Guntur District – 08648 216952)**

# మారిన రూపురేఖలు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలో కౌతవరం రైల్వే స్టేషన్ కొత్త రూపు సంతరించుకుంది. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఉన్న రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనుల్లో భాగంగా దీనిని అభివృద్ధి



ఆధునికీకరించిన కౌతవరం రైల్వే స్టేషన్

చేశారు. గత నెలలో పనులు చేపట్టి పూర్తి చేశారు. గతంలో ప్లాట్‌ఫామ్‌పై సిమెంట్ రేకులతో షెడ్ ఉండేది. గాలికి రేకులు ఎగిరిపోయేవి. దీనికితోడు షెడ్ కిందకు ఉండి వెలుతురు లేకుండా పోయింది. ఆధునికీకరణ పనుల్లో భాగంగా పాత రేకులు తొలగించి షెడ్ ఎత్తు పెంచారు. సిమెంట్ రేకుల స్థానంలో అల్యూమినియం రేకులను ఏర్పాటు చేశారు. ప్రయాణికులు కూర్చోవడానికి టైల్స్‌తో ప్లాట్‌ఫామ్ నిర్మించారు.

**EENADU, 11/09/2016**

# కొత్తవరం రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు

కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే : మండలంలోని కౌతవరం రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నారు విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఉన్న రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ పనుల్లో భాగంగా కౌతవరం స్టేషన్ ప్లాట్‌ఫారం పనులు నిర్వహిస్తున్నారు గతంలో ప్లాట్‌ఫారంపై సిమెంట్ రేకులతో షెడ్ ఉండేది అయితే గాలివానలకు రేకులు పగిలి రక్షణ కరవైంది అందులోనూ షెడ్ కిందకు ఉండి వెలుతురు లేకుండా పోయింది దీంతో నేడు పాత రేకులు తొలగించి గడ్డర్లతో నాలుగడుగుల మేర ఎత్తు పెంచారు వాటిపై అల్యూమినియం రేకులను ఏర్పాటు చేపట్టారు



గడ్డర్లతో ఎత్తు పెంచిన రైల్వేస్టేషన్

**EENADU, 01/08/2016**

# రైల్వే డబ్లింగ్ షురూ

## విజయవాడ-మచిలీపట్నం మధ్య పనులు

**గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే**

ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విజయవాడ-మచిలీపట్నం రైల్వేలైన్ డబ్లింగ్ పనులు గుడ్లవల్లేరు మండలంలో చురుగ్గా నిర్వహిస్తున్నారు. ఈ రూట్‌లో ఈ మండలంలోనే ఎక్కువ రైల్వేస్టేషన్‌లు ఉన్నాయి. అటు అంగలూరు, తర్వాత గుడ్లవల్లేరు, కౌతవరం, వడ్లమన్నాడుల్లో స్టేషన్లు ఉన్నాయి. వీటిలో కౌతవరం వద్ద క్రాసింగ్‌లైన్ కూడా ఉంది. ప్రస్తుతం వడ్లమన్నాడు నుంచి అంగలూరు వరకూ డబ్లింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్నింటికీ సంబంధించి అంగలూరు వద్ద మిక్సింగ్ యంత్రాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న రైల్వేట్రాక్‌కు పడమర వైపు సమాంతరంగా నూతన లైన్ నిమిత్తం పనులు చేస్తున్నారు. రైల్వేట్రాక్‌కు కొత్త ట్రాక్ స్థలానికి మధ్య మనుషులు, పశువులు ట్రాక్ దాటకుండా పనులకు ఆటంకం లేకుండా సరుకుబాదులతో దడిలాగ కట్టారు. వీటికి రేడియం స్టిక్కర్లను హెచ్చరికగా ఏర్పాటు చేశారు. కొత్తట్రాక్ స్థలంలో భారీ యంత్రాలతో జంగిల్ క్లియరెన్స్ చేశారు. అనంతరం భారీ టిప్పర్లతో బుసక పోస్తూ వాటిని ఎప్పటికప్పుడూ పొక్లెయిన్‌లతో, బుల్‌డోజర్లతో చదును చేస్తున్నారు. పాత కల్వర్టుల పక్కన కొత్తవి నిర్మించేందుకు మార్కింగ్‌లు ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న బుసక లేయరింగ్‌పై కంకర, చిప్స్ పరిచి తిరిగి గట్టిపడేవరకు చదును చేస్తామని, తర్వాత మళ్లీ బుసక పోసి చదును చేస్తామని గుత్తేదార్ల ప్రతినిధులు పేర్కొన్నారు.







1. అంగలూరు రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన యంత్రాలు, కంకరచిప్స్

2. కౌతవరం వద్ద నూతన కల్వర్టు నిర్మాణానికి ఏర్పాట్లు



పెసరమిల్లి వద్ద బుసకను తోస్తున్న యంత్రం

**ENADU, 04/03/2017**




**Present Kavutaram Railway Station Pictures**

# Trains passing KAVUTARAM (KVM) Station:

| NAME | NUMBER | SOURCE | DESTINATION | RUNS ON |
|---|---|---|---|---|
| MTM EXP | 17249 | MACHILIPATNAM | SECUNDERABAD JN | ALL DAYS |
| MACHILIPATNAM EXP | 17250 | SECUNDERABAD JN | MACHILIPATNAM | ALL DAYS |
| TPTY-MTM NS EXP | 17401 | TIRUPATI | MACHILIPATNAM | ALL DAYS |
| NS MTM-TPTY EXP | 17402 | MACHILIPATNAM | TIRUPATI | ALL DAYS |
| MTM EXP | 12749 | MACHILIPATNAM | SECUNDERABAD JN | ALL DAYS |
| MTM-VSKP PASS | 57229 | MACHILIPATNAM | VISAKHAPATNAM | ALL DAYS |
| MACHILIPATNAM EXP | 12750 | SECUNDERABAD JN | MACHILIPATNAM | ALL DAYS |
| VSKP-MTM PASS | 57230 | VISAKHAPATNAM | MACHILIPATNAM | ALL DAYS |

# EVOLUTION OF OWNERSHIP OF SOUTH CENTRAL RAILWAY

| | | |
|---|---|---|
| THE MADRAS RAILWAY COMPANY<br>FORMED: 08-07-1845<br>ESTD: 26-07-1852 | | THE SOUTHERN MAHRATTA RAILWAY<br>ESTD: 1881 |
|  CERTIFICATE OF SHARE.<br>The Madras Railway Company<br>£20 Share.<br>This is to Certify that Alexander Greig ... is the Proprietor of Share. Number 17887 of The Madras Railway Company, subject to the Regulations of the said Company. Given under the Common Seal of the said Company the First day of October in the year of our Lord 1852.<br>Managing Director. | THE SOUTHERN MAHRATTA RAILWAY HAD PURCHASED WHOLE OF MADRAS RAILWAY |   |
| | THE MADRAS AND SOUTH MAHRATTA RAILWAY (MSM)<br>01-01-1908 |   |
| | MANAGEMENT OF MSM RAILWAY TAKENOVER DIRECTLY BY GOVT. OF INDIA<br>01-04-1944 | |
|   | MERGER OF MSM RAILWAY+SOUTH INDIAN RAILWAY+MYSORE STATE RAILWAY<br>(14-04-1951) |   |
|  | SOUTHERN RAILWAY<br>(ONE OF 16 ZONES OF INDIAN RAILWAYS | SOUTHERN RAILWAY<br>SR<br>SERVES THE SOUTH<br>LOOK AHEAD-LOOK SOUTH |
| भारतीय रेल • INDIAN RAILWAY | SOUTH CENTRAL RAILWAY | भारतीय रेल South Central Railway |
| भारतीय रेल<br>INDIAN RAILWAYS | INDIAN RAILWAYS | भारतीय रेल • INDIAN RAILWAYS |







**Pictures of Kavutaram First Railway Station –‘Kavutaram Gate’**

**References:**


1. **Railways in Madras Presidency – Beginnings – excerpts from Indian Railways, Administration Report, 1906**

2. **Musical link to Masula Rail Rail Line, T. Appala Naidu, MACHILIPATNAM, DECEMBER 02, 2013**

3. **Commuting Facilities in early 20th century in Krishna District narrated by late Mr. Lanka Venkata Ramana published in the Special Issue Krishna Pushkara -2003.**